# వాల్గొండ గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 02:** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో మల్లాపూర్ మండల వాల్గొండ గ్రామ గోదావరి పరివాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు . భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు భారీగా చేరుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్న కారణంగా గోదావరి పరివాహక ప్రాంతానికి ఎవరు కూడా వెళ్లకూడదని ముఖ్యంగా చేపలు పట్టేవారు గొర్రెల కాపరులు వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు గ్రామస్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు గోదావరి పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టర్ సత్యప్రసాద్ వెంట జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిఎస్పి ఉమామహేశ్వరరావు ఎస్సై కిరణ్ కుమార్ ఎమ్మార్వో వీర్ సింగ్ ఎంపీడీవో ఎంపీవో నాయకులు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన ఆర్యవైశ్య సంఘ కుటుంబాలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 02:** మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యవర్గ సభ్యులు అనంతరం ఆర్యవైశ్య సామూహిక వన భోజనాల కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ప్రారంభించారు దాదాపు పది హేను వందల మందికి పైగానే భోజనాలకు ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎలిమి రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ సంస్కృత కమిటీ అధ్యక్షులు చింత లవ కుమార్ మహిళా మండలి అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత మైలారపు లక్ష్మి కోట ధనలక్ష్మి చాడ పావని బండారి గోపి బండారి ప్రసాద్ చిటిమెల్లి శ్రీనివాస్ జొన్న శ్రీనివాస్ వెలగందుల లక్ష్మీ నరసయ్య జలంధర్ కట్కం శంకర్



ఎలగందుల అజయ్ పుల్లూరి నవీన్ పాంపట్టి అమర్నాథ్ ఎలగందుల షామిలి పాంపట్టి సంధ్యారాణి యెలిమి జ్యోతి తదితరులతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## కడెం ప్రాజెక్టు ను సందర్శించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 02** :తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా నిర్మల్ జిల్లా కడెం డ్యాం ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు ని మర్యాద పూర్వకంగా కలసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టి పిసిసి ఫిషర్ మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జగిత్యాల సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి వేములవాడ దేవస్థానం మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్ మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు సందర్భంగా పట్టణ ప్రజలు మారుమూల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాగులు చెరువుల నీరు చేరే అవకాశం ఉన్న లోతట్టు గ్రామాల ప్రాంత ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రదేశాలకు అధికారులు వెంటనే తరలించాలని ప్రజలకు ఎలాంటి ముప్పు రాకుండా వారికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలతో సౌకర్యాలు కల్పించాలని అధికారులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన తైక్వాండో సభ్యులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాస్టర్ తైక్వాండో క్లబ్ మెట్ పల్లి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథి జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారపు రాంబాబు పాల్గొని పిల్లలను మోటివేట్ చేశారు, భవిష్యత్ లో ఇలాంటి సమాజానికి ఉపయోగ పడే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మా సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు . పిల్లలతో చిన్నతనం నుండి ఇలాంటి కార్యక్రమాలు చేయిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమం లో తైక్వాండో శిక్షకులు నావనంది రమేష్ క్లబ్ అధ్యక్షులు ఎలగందుల అజయ్ పాల్గొన్నారు

## కోరుట్ల లో రియల్టర్ల కబ్జా లతో ఆక్రమణలకు గురవుతున్న కోరుట్ల వాగు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 02:** కోరుట్ల లోని స్మశాన వాటిక ను సందర్శించిన బిజెపి నాయకులు మాట్లాడుతూ స్మశాన వాటిక కు మరో ఒడ్డున ఉన్న భూమిని కబ్జా చేసి దానికి గోడ నిర్మించారని దానివల్ల వాగు యొక్క వెడల్పు తగ్గిపోయి నీటి ప్రవాహం స్మశాన వాటిక వైపు ప్రవహిస్తుందని దానివల్ల స్మశాన వాటిక గోడలు ఇప్పటికీ రెండు సార్లు నీటి ప్రవాహానికి కూలిపోయాయని ఈ కబ్జాలపై తక్షణమే మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ జిల్లా కలెక్టర్ లు స్పందించి కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీనారాయణ కోరుట్ల బిజెపి టౌన్ అధ్యక్షులు బింగి వెంకటేష్ కౌన్సిలర్ పెండెం గణేష్ ప్రధాన కార్యదర్శులు నవీన్ సాగర్ సీనియర్ నాయకులు తునికి భాస్కర్ పోతుగంటి శ్రీనివాస్ గుజ్జేటి రాజేందర్ బిజెవైయం టౌన్ ప్రెసిడెంట్ కలల సాయి చంద్ దళిత మోర్చా అధ్యక్షుడు బెక్కం అశోక్ దామ సంతోష్ తదితరులతో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## జనం గుండె చప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

### మండల కాంగ్రెస్ నాయకులు వెన్నెబోయిన వెంకటరమణ



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 02** : ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేదవాడి ముఖం పై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు జనం గుండెల్లో గూడు కట్టుకొని నిత్యం ప్రజా పూజలు అందుకుంటున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ నాయకులు వెన్నెబోయిన వెంకటరమణ కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం బచ్చోడు గ్రామంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బచ్చోడు లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెన్నెబోయిన మాట్లాడుతూ జలయజ్ఞం తో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడని సర్కార్ పాలనలోనే కాదు. స్నేహం లోనూ సాయం లోనూ వైఎస్ రాజశేఖరరెడ్డి ది ఓ అరుదైన వ్యక్తిత్వం అని కొనియాడారు. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం ఆయన పేరని జన హృదయ విజేత వైఎస్ 2009లో అకాల మరణం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని కుదిపి వేసిందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ 108 ఉచిత కరెంటు ఉచిత బియ్యం లాంటి ఎన్నో సేవా పథకాలను ప్రజల ముందుకు తెచ్చి అపర భగీరథుడు గా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోళ్ళ వెంకట్రావు గుజ్జ రాంబాబు కోడి ఎలమంచి ఏ ఉపేందర్ వెన్నబోయిన రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 02:** వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ రైతులకు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేసిన సేవల గురించి కొనియాడారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేట స్మశాన వాటిక వద్ద గల బ్రిడ్జిని పరిశీలించిన పంచాయతీరాజ్ డిఈ రమణ రెడ్డి





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 02:** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామ స్మశాన వాటిక వద్ద గల బ్రిడ్జిని స్థానిక నాయకులతో కలిసి పంచాయతీరాజ్ డిఈ రమణ రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు వ్యవసాయ పనులకు వెళ్ళాలంటే నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు తప్పకుండా ఇదే బ్రిడ్జి పై నుండి వెళ్ళాలి కాని ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వచ్చే వరదల కారణంగా బ్రిడ్జిపై నుండి ఉధృతంగా నీరు ప్రవహించడం వల్ల బ్రిడ్జి నిర్మాణం చెడిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పంచాయతీరాజ్ అధికారులకు విన్నవించగా సోమవారం రోజున పంచాయతీరాజ్ డిఈ రమణ రెడ్డి బ్రిడ్జిని సందర్శించి నూతన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ అంచనా కొరకు పరిశీలించినట్లు తెలిపారు. డిఈ రమణ రెడ్డి వెంట జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏలాల జలపతి రెడ్డి మాజీ రేగుంట ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు గోల్కొండ రమేష్ ఏలేటి జలపతి రెడ్డి ఎనడ్ల లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## మెట్ పల్లి రాజీవ్ చౌరస్తాలో గల ఈ బొంద బొక్కల దవాఖాన కు దారి





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 02:** మెట్ పల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డు లో ఉన్న బస్ డిపో రాజీవ్ చౌరస్తాలో ఏర్పడిన ఈ బొంద వలన ప్రతి రోజు ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు పడుతూ ప్రమాదవశాత్తు క్రింద పడుతున్నారు బొక్కలు విరిగు తున్నా ఈ బొంద ను శాశ్వత పరిష్కారం గా మూసివేసి ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా స్థానిక మున్సిపల్ అధికారులు గానీ హైవే అథారిటీ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ చొరవ తీసుకుని తక్షణమే ఈ బొంద ను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 02 :** టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు ఆయన నివాసం లో వైఎస్సార్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ మాట్లాడుతూ వైఎస్సార్ 1949 లో జన్మించి 28 సంవత్సరాల వయసులో ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారని ఆరు సార్లు ఎమ్మెల్యే గా నాలుగు సార్లు ఎంపిగా గెలిచి ఓటమి ఎరుగని నేతగా నిలిచారని గుర్తుచేశారు 2004.సంవత్సరం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం అయ్యారని అప్పుడు రైతులు పడుతున్న కష్టాలను చూసి ఉచిత కరెంటు ఫైల్ పై సంతకం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దిన్ పాషా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన గోవర్ధన్ కోరుట్ల నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత రాజ్ కల్లెడ గంగాధర్ ఆనంద్ రెడ్డి తోగిటి నాగరాజు సమీర్ సర్కార్ కోరే రాజ్ కుమార్ ఎండి అన్వర్

